మీ డాక్టర్ కల మా NEET
ఆన్ లైన్ కోచింగ్ తో ...
Scholoria
The New Era of Learning

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ అఫ్ న్యూ భారత్




సంపుటి - 01 సంచిక - 50 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 23-02-2026 సోమవారం పేజీలు : 6

# శాసన మండలిలో లడ్డూ సెగ

## మాటల యుద్ధం, చెప్పుల వివాదం



2 లో

అమరావతి(బీఎన్ఎస్): ఆంధ్రప్రదేశ్ శాసన మండలి బడ్జెట్ సమావేశాలు గత వారం రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ అంశంపై అట్టుడుకుతున్నాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుని సభ పలుమార్లు వాయిదా పడింది.

ప్రధాన వివాదం ఏమిటి?

వైసీపీ సభ్యులు 'ఇందాపూర్ డెయిరీ' మరియు ముఖ్యమంత్రి కుటుంబానికి చెందిన 'హెరిటేజ్ ఫుడ్స్' మధ్య సంబంధాలు ఉన్నాయని, ఈ డెయిరీ ద్వారానే టీటీడీకి నెయ్యి సరఫరాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్నారు. దీనిపై చర్చ జరపాలని వాయిదా తీర్మానం కోరగా, మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు దానిని తిరస్కరించడం వివాదానికి దారితీసింది.

ముఖ్యాంశాలు:

ఫోటోల వివాదం: ఫిబ్రవరి 20న వైసీపీ సభ్యులు శ్రీవేంకటేశ్వర స్వామి ఫోటోలను పట్టుకుని పోడియం వద్ద నిరసన తెలిపారు. అయితే, కాళ్లకు బూట్లు, చెప్పులు ధరించి దైవ చిత్రపటాలను పట్టుకోవడంపై అధికార పక్షం (టీడీపీ ) తీవ్రంగా మండిపడింది. ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ధరల ఆరోపణలు: గత ప్రభుత్వ హయాంలో రూ. 320 కేజీ ఉన్న నెయ్యి ధర, ఇప్పుడు రూ. 700లకు ఎలా పెరిగిందని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ఇది పెద్ద కుంభకోణమని ఆయన ఆరోపించారు.

ప్రభుత్వ కౌంటర్: హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ.. గతంలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యి వాడకం జరిగిందని ల్యాబ్ నివేదికలు చెబుతున్నాయని, చర్చకు తాము సిద్ధమని, అయితే వైసీపీ సభ్యులు ముందుగా దైవానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

హెరిటేజ్ స్పందన: తమ సంస్థకు నెయ్యి సరఫరాతో ఎలాంటి సంబంధం లేదని హెరిటేజ్ ఫుడ్స్ ఇప్పటికే స్పష్టం చేసింది. తప్పుడు ఆరోపణలు చేసినందుకు బొత్స సత్యనారాయణకు లీగల్ నోటీసులు కూడా పంపినట్లు సమాచారం.

రాజకీయ విమర్శలు:

"దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగడం వైసీపీకే చెల్లింది. చెప్పులు వేసుకుని స్వామి వారి ఫోటోలు పట్టుకోవడం క్షమించరాని నేరం." – నారా లోకేష్ (ఎక్స్ వేదికగా)

"చర్చకు భయపడే ప్రభుత్వం దెర్శన్లు, ఫోటోల పేరుతో అసలు విషయాన్ని పక్కదారి పట్టిస్తోంది." – వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

ప్రస్తుతానికి ఈ వివాదం కారణంగా మండలి సమావేశాలు సోమవారానికి వాయిదా పడ్డాయి.

# ఏపీ లో అద్భుత అవకాశాలు



2 లో

అమరావతి (బీఎన్ఎస్): సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల భేటీ అయ్యారు. డైనమాటిక్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఛైర్మన్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉదయంత్ మల్హోత్రా, ఏరోస్పేస్ విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ & హెడ్ పీ. చలపతి, డైరెక్టర్ అహిల్యా మల్హోత్రా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆండ్రియా మిలానీ, సంస్థ యూరప్ వ్యాపార కార్యకలాపాల సీనియర్ ఎగ్జిక్యూటివ్ క్రిస్టినా లిడేగార్డ్ సీఎంతో జరిగిన సమావేశంలో ఉన్నారు.

# కమిషన్ ఇస్తేనే కండలేరు జలాశయం నష్టపరిహారం

- పరిహారం జాబితాలో అర్హులకు అన్యాయం
- గుండవోలు రైతుల ఆవేదన


2 లో

నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్) :-కండలేరు జలాశయం ముంపు ప్రాంత రైతులకు అందాల్సిన పరిహారం విషయంలో తమను దారుణంగా మోసం చేశారని రాపూరు మండలం గుండవోలు గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ బాధిత రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. కండలేరు జలాశయం వల్ల గుండవోలు గ్రామంలోని పలు పొలాలు ముంపునకు గురయ్యాయి.




# గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటన

## : అభివృద్ధి పనులకు శ్రీకారం


2 లో

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం (ఫిబ్రవరి 22, 2026) గుంటూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ముఖ్య అంశాలు:

డాక్ సేవక్ సమ్మేళనం: గుంటూరులోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీలో జరిగిన 'గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం'లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా పాల్గొన్నారు.

అవార్డుల ప్రధానం: ఉత్తమ ప్రతిభ కనబరిచిన డాక్ సేవక్ సిబ్బందికి సీఎం అవార్డులను అందజేశారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ తోనే దేశంలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి

గుంటూరు, ఫిబ్రవరి 22: దేశంలో అత్యంత కీలకమైన లాజిస్టిక్స్ వ్యవస్థగా డాక్ సేవక్ లు సేవలందిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ పెరిగినా, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా డాక్ సేవక్ ల స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని సీఎం స్పష్టం చేశారు. గుంటూరులో నిర్వహించిన గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళన్ కార్యక్రమంలో కేంద్రమంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తపాలా శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోస్ట్ మాస్టర్ లను సన్మానించారు.


2 లో


2 లో

# లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు..!

హైదరాబాద్ (బీఎన్ఎస్): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మావోయిస్టు పార్టీ అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డితోపాటు 16 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఆదివారం ఆసిఫాబాద్ అడవుల్లో తెలంగాణ ఎస్ఐబీ ఎదుట వీరంతా లొంగిపోయారు.


2 లో

# విజయవంతంగా ముగిసిన రైతుబడి అగ్రి షో

- సుమారు లక్ష మంది రైతుల సందడి

హైదరాబాద్ (బీఎన్ఎస్): హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన రైతుబడి అగ్రి షో విజయవంతంగా ముగిసింది. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ప్రదర్శనకు సుమారు లక్ష మంది రైతులు హాజరై, వ్యవసాయ రంగంపై తమ ఆసక్తిని చాటుకున్నారు.

# బాధితులకు సత్వర న్యాయం



2 లో

హైదరాబాద్: ములుగు జిల్లాలోని జె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం లో భాగంగా భూసేకరణ కోసం జూన్ 2వ తేదీలోపు 600 కోట్లు రూపాయలు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలలోపు అన్ని అంచనాలను ప్రభుత్వం ముందుంచి ఆమోదం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

దేవాదుల పంప్ హౌస్‌ను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. నెల రోజుల్లోపు దేవాదుల పంప్ మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చిలో మంత్రివర్గ సమావేశంలో అన్ని అంచనాలకు ఆమోదం తెలియజేస్తామని చెప్పారు.

# నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ పేర్లతో భారీ మోసం బట్టబయలు

- హైదరాబాద్‌లో మాధవి అలియాస్ సిరి చందన అరెస్ట్
- నకిలీ సినిమాల పేరుతో యువతను మోసం చేసిన గ్యాంగ్
- మరో 12 నకిలీ దర్శకులు, 12 మంది బాధిత హీరోల వివరాలు త్వరలో వెల్లడి

2 లో



# డబుల్ ఇంజన్ సర్కార్ తోనే దేశంలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... గ్రామీణ డాక్ సేవకుల సేవలు చిరస్మరణీయం. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ పార్సిల్ వెళ్లాలంటే డాక్ సేవకుల వల్లే సాధ్యం. నేను చదువుకునే రోజుల్లో ఏ పని కావాలన్నా తపాలా వ్యవస్థపైనే ఆధార పడేవాళ్లం. గతంలో అతిపెద్ద కమ్యూనికేషన్ వ్యవస్థ పోస్టల్ సేవలే. పార్సిళ్లు, మనీ ఆర్డర్ల కోసం పోస్ట్ మ్యాన్ ఎప్పుడు వస్తారా అని ఎదురు చూసే పరిస్థితి. టెలీ కమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు రావాలని బలంగా కోరుకున్నాం. నేడు 4 జీ సేవలు అందుబాటులోకి వచ్చినందుకు గర్వపడుతున్నాం. భారతీయ తపాలా శాఖకు ఉన్నంత నెట్వర్క్... మరే దేశంలోనూ ఏ పోస్టల్ సంస్థకు లేదు. మనకు స్వాతంత్ర్యం రాక ముందు నుంచే బలంగా ఉన్న వ్యవస్థల్లో భారతీయ తపాలా శాఖ ఒకటి. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పరోక్షంగా కీలక పాత్ర పోషించిన ఘనత పోస్టల్ శాఖకు ఉంది. దేశంలో 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు ఉంటే, అందులో 90 శాతం గ్రామాల్లోనే ఉన్నాయి. ఇందులో దాదాపు 2.7 లక్షల గ్రామీణ డాక్ సేవకులు పనిచేస్తున్నారు. మన రాష్ట్రంలో 9,100కు పైగా పోస్టాఫీసుల ద్వారా..17,000కు పైగా గ్రామీణ డాక్ సేవక్‌లున్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందంటే అందుకు డాక్ సేవకులే కారణం. 33 శాతం మేర డీబీటీ ద్వారా ఆర్థిక సాయం డాక్ సేవకుల ద్వారానే జరడం అభినందనీయం. బ్యాంకింగ్ సేవలు, బీమా సేవలు, డీబీటీ అనుసంధాన సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు డాక్ సేవకుల ద్వారానే అందుతున్నాయి. వికసిత్ భారత్, స్వరాంధ్ర సాధనకు డాక్ సేవకులు వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు.

డాక్ సేవకులకు ఎలక్ట్రికల్ సైకిళ్లు

డాక్ సేవకుల గౌరవం పెంచేలా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పనిచేస్తున్నారు. జ్యోతిరాదిత్య తండ్రి మాధవరావ్ సింధియాతో నేను కలిసి పని చేశాను. విశాఖలోని గాజువాకలో ఒక ప్రాంతానికి సింధియా పేరుంది. త్వరలోనే ఆ ప్రాంతాన్ని జ్యోతిరాదిత్య సందర్శించాలని కోరుతున్నాను. టెక్నాలజీ ఎంత పెరిగినా మానవత్వంతో పని చేసిది డాక్ సేవకులే. వారి కోసం కేంద్ర మంత్రి డ్రెస్ కోడ్ ను డిజైన్ చేశారు. డాక్ సేవకులకు ఎలక్ట్రికల్ సైకిళ్లు కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరుతున్నాను. దీనివల్ల పొల్యూషన్ బెడద ఉండదు. డాక్ సేవక్ లు విధులు నిర్వహించటంలోనూ చక్కగా ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్ తో డబుల్ స్పీడ్ లో అభివృద్ధి

నేను ఆనాడు టెక్నాలజీని ప్రమోట్ చేశాను. నేను రూపొందించిన విజన్ కారణంగా దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. 2047 నాటికి మన దేశం నెంబర్ వన్ గా ఉండాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారుతో డబుల్ స్పీడ్ లో



అభివృద్ధి జరుగుతోంది. 20 నెలల్లో సంక్షేమం అందించాం. అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నాం. సుపరిపాలనకు నాంది పలికాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను పౌరుల ఇంటి వద్దకే అందిస్తున్నాం. గత పాలకులు అమరావతిని స్మశానం, ఎడారి అన్నారు. దేవతల రాజధాని అమరావతి. ప్రపంచం మెచ్చేలా రాజధానిని నిర్మిస్తాం. గడిచిన ఐదేళ్లలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందే గోదావరిని పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాకుండా లాభాలబాట పట్టించాం. జనవరిలో రూ. 54 కోట్ల లాభాలు ఆర్జించేందుకు ఎన్డీఏ పాలన సామర్థ్యమే కారణం. ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సుకు 80 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో మన దేశ నూతన ఆవిష్కరణలు చూసి వారంతా ఆశ్చర్యపోయారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహిస్తే దేశ పరువు తీసే విధంగా కాంగ్రెస్ అర్ధనగ్న ప్రదర్శనలు చేసింది. వారికి ఏఐ తెలీదు. టెక్నాలజీపై అవగాహన లేదు. బ్రాండ్ దెబ్బతీసేలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు.



# బాధితులకు సత్వర న్యాయం

మొదటి పేజీ తరువాయి

శాసనసభ సమావేశాల సమయంలో దేవాదుల ఎత్తిపోతల పథకంపై ప్రజాప్రతినిధులు, అధికారులతో కమిటీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

తెలంగాణలోని అన్ని ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం గ్రీన్ ఛానెల్ లో నిధులు మంజూరు చేస్తామని, భూ సేకరణ జాప్యం వల్ల ప్రాజెక్టుల పనులు ఆగడానికి వీలు లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు..!

మొదటి పేజీ తరువాయి



దేవ్ జీ ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కేంద్ర కమిటీ సభ్యుడు, సెక్రెటరీ జనరల్‌గా కొనసాగుతున్నారు. గతేడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లో నంబాల కేశవరావు మరణించారు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీకి దేవీజీ సారథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం 'ఆపరేషన్ కగార్' పేరిట ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా జన జీవన స్రవంతిలో కలిసి.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలంటూ మావోయిస్టులకు కేంద్రం పిలుపునిచ్చింది. దాంతో పలువురు మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. మరికొంత మంది ఎన్‌కౌంటర్‌లో మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. మరికొంత మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోలేదు. మరోవైపు ఆపరేషన్ కగార్ కోసం నిర్దేశించుకున్న సమయం మరికొద్ది రోజుల్లో ముగియనుంది.

అలాంటి వేళ.. మావోయిస్టుల కోసం వారి ప్రభావిత రాష్ట్రాల్లో భద్రత బలగాలు.. జల్లెడ పడుతున్నాయి. దీంతో మధ్యప్రదేశ్ నుంచి తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలోకి మావోయిస్టుల అగ్రనేతలు దేవ్ జీతోపాటు పలువురి నేతలు ప్రవేశించారంటూ నిఘా వర్గాల నుంచి కేంద్ర భద్రతా బలగాలకు సమాచారం అందింది. దాంతో కర్రెగుట్టలో ఇటీవల జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించారు. వీరిలో అగ్రనేతలు ఉన్నారంటూ చర్చ జరిగింది. దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల్లో కూబింగ్ నిర్వహించారంటూ ఈ ఎన్‌కౌంటర్ సమయంలో ప్రచారం జరిగింది.

# కమిషన్ ఇస్తేనే కండలేరు జలాశయం నష్టపరిహారం

మొదటి పేజీ తరువాయి

ఇందులో భాగంగా తమకు గ్రామానికి చెందిన పెంచలస్వామి అనే వ్యక్తి మధ్యవర్తిగా ఉంటూ కండలేరు జలాశయం నష్టపరిహారం ఇప్పిస్తానని నమ్మబలికి, తమ దగ్గర నుంచి సంతకాలు తీసుకున్నారని రైతులు తెలిపారు. ఖాళీ స్టాంపు పేపర్లు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు చేయించుకుని, ఇప్పుడు పరిహారం జాబితాలో పేర్లు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కు సమర్పించిన 82 మంది లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంపై ప్రశ్నించగా, రూ. 50,000 ఇస్తేనే జాబితాలో పేరు చేరుస్తానని బెదిరిస్తున్నట్లు రైతులు శేఖర్, మోహన్ వెల్లడించారు. ముంపునకు గురైన తమ పొలాలను వదిలి, అసలు సంబంధం లేని జలాశయంకి దూరంగా ఉన్న ప్రాంతాల పొలాలకు పరిహారం మంజూరు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీని విషయలో కలెక్టర్, రెవిన్యూ అధికారులు చొరవ చూపి, నిజ నిర్ధారణ చేసి సదరు వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయవలసిందిగా ప్రాధేయపడ్డారు.

# ఏపీ లో అద్భుత అవకాశాలు



అమరావతి (బీఎన్ఎస్): సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల భేటీ అయ్యారు. డైనమాటిక్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉదయంత్ మల్హోత్రా, ఎరోస్పేస్ విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ & హెడ్ పీ. చలపతి, డైరెక్టర్ అహిల్యా మల్హోత్రా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆండ్రియా మిలానీ, సంస్థ యూరప్ వ్యాపార కార్యకలాపాల సీనియర్ ఎగ్జిక్యూటివ్ క్రిస్టినా లిడేగార్డ్ సీఎంతో జరిగిన సమావేశంలో ఉన్నారు. ఏవియేషన్ రంగంలో, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో తమ సంస్థ కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. డిఫెన్స్ రంగంలో తమ సంస్థ అనుభవాన్ని వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు ఎపి ప్రభుత్వ విధానాలు, డిఫెన్స్, ఏరో స్పేస్ రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు శాఖ కార్యదర్శి యువరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నెట్‌ఫ్లిక్స్ఓటీటీ పేర్లతో భారీ మోసం బట్టబయలు




హైదరాబాద్, బిఎన్ఎస్ : నెట్‌ఫ్లిక్స్, ప్రముఖ నిర్మాణ సంస్థలు మరియు ఫిల్మ్ చాంబర్ పేర్లను ఉపయోగించి సినిమాల అవకాశాల పేరుతోయువతను మోసం చేస్తున్న ముఠాపై హైదరాబాద్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా భావిస్తున్న మాధవి అలియాస్ సిరి చందనను పోలీసులు అరెస్ట్ చేశారు.

పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ ముఠా నెట్‌ఫ్లిక్స్, ఓటీటీ ప్రాజెక్టులు, అలాగే ప్రముఖ నిర్మాణ సంస్థలు అయిన మైత్రి మూవీ మేకర్స్, అన్నపూర్ణ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్స్, డీవీవీ దానయ్య తదితర సంస్థల పేర్లను దుర్వినియోగం చేసినట్లు వెల్లడైంది. అంతేకాకుండా తెలుగు ఫిల్మ్ చాంబర్, ఇండియన్ ఫిల్మ్ చాంబర్, సౌత్ ఇండియన్ ఫిల్మ్ చాంబర్, ఇండియన్ లీగల్ టీమ్ వంటి పేర్లను కూడా నమ్మకంగా చూపించి మోసాలకు పాల్పడినట్లు సమాచారం.

ఈ సంస్థతో సంబంధం ఉన్న మరో 12 మంది నకిలీ దర్శకులు మరియు 12 మంది బాధిత హీరోల వివరాలను త్వరలో పోలీసులు వెల్లడించనున్నారు. శంకర్ సినిమాలకు సంబంధం ఉందని చెబుతూ, వాస్తవానికి సంబంధం లేని ప్రాజెక్టుల పేర్లతో కూడా బాధితులను మోసం చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇంకా 50 నుండి 60 వరకు నకిలీ సినిమాల పేర్లతో కొత్తగా మోసాలకు ప్రణాళికలు రూపొందించినట్లు విచారణలో బయటపడింది. ఈ మోసగాళ్ల నెట్‌వర్క్ దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించి ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో పాల్గొన్న ఇతర సభ్యులను కూడా త్వరలో గుర్తించి అరెస్ట్ చేసే అవకాశముందని అధికారులు తెలిపారు. సినిమాలలో అవకాశాల పేరుతో డబ్బులు అడిగే వ్యక్తుల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

హెచ్చరిక:

సినిమా అవకాశాలు, ఓటీటీ ప్రాజెక్టులు లేదా ప్రముఖ నిర్మాణ సంస్థల పేర్లతో డబ్బులు డిమాండ్ చేసే వారిపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటన

## : అభివృద్ధి పనులకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

పోస్టల్ సేవలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు.

వినుకొండ అభివృద్ధి: అంతకుముందు శనివారం వినుకొండలో జరిగిన సభలో మాట్లాడుతూ.. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మారుస్తామని, అక్కడ డయాలసిస్ మరియు ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర: 'స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల సేకరణ కోసం ప్రత్యేక 'స్వచ్ఛ రథాన్ని' ప్రారంభించారు. మార్చి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో 100% ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించేలా లక్ష్యాన్ని నిర్దేశించారు.

సీఎం ప్రసంగంలోని కీలక వ్యాఖ్యలు: "సాంకేతికతను (ఏఐ) అందిపుచ్చుకుంటూనే మానవీయ సంబంధాలను కాపాడుకోవాలి. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యం. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా మా ప్రభుత్వం కృషి చేస్తోంది."

సీఎం పర్యటన నేపథ్యంలో గుంటూరు జిల్లాలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ పర్యటనతో స్థానిక కేడర్‌లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# విజయవంతంగా ముగిసిన రైతుబడి అగ్రి షో

మొదటి పేజీ తరువాయి



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వారాంతం కావడంతో అగ్రి షోను సందర్శించేందుకు భారీ సంఖ్యలో రైతులు, సందర్శకులు తరలివచ్చారు. సాగు రంగంలో వచ్చిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పరికరాలు, యంత్రాలు, కొత్త పద్ధతులు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

రైతులతో పాటు వ్యవసాయ విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా అధునాతన వ్యవసాయ పరికరాలపై విశేష ఆసక్తి చూపించారు. వాటి వినియోగ విధానం, ప్రయోజనాలు గురించి స్టాల్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

మరుసటి సంవత్సరం ఫిబ్రవరి 3, 4, 5, 6 తేదీల్లో రామోజీ ఫిలిం సిటీ పరిసరాల్లో మరింత విస్తృత స్థాయిలో ఈ అగ్రి షోను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# వీరవెల్లిపాలెం గ్రామస్తుల ఆందోళన



కొత్తపేట (బీఎన్ఎస్): నిత్యం ఓఎన్జిసి కార్యకలాపాల వల్ల తమ రోజువారి జీవితానికి ఇబ్బంది కల్పించడంతోపాటు పర్యావరణ ముప్పును వ్యతిరేకిస్తూ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవెల్లి పాలెం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గ్రామస్తుల ఆందోళనను అడ్డుకున్న పోలీసులు, నచ్చచెప్పి పంపించేశారు.

# కొల్లూరు భూముల వివాదం

## అసలైన యజమానులెవరు? 1984 విభజన చట్టబద్ధతపై స్పష్టత

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధి మధ్య భూముల విలువలు ఆకాశాన్నంటుతున్నాయి. అదే సమయంలో పాత రికార్డులు, వారసత్వ హక్కులు, ప్రభుత్వ నోటీసులు, మధ్యవర్తుల ఒప్పందాలు వంటి అంశాలు అనేక ప్రాంతాల్లో వివాదాలకు దారి తీస్తున్నాయి. అలాంటి అత్యంత చర్చనీయాంశమైన కేసుల్లో ఒకటిగా నిలిచింది కొల్లూరు ప్రాంత భూముల వ్యవహారం.

ఈ వివాదంలో ప్రధానంగా నిలుస్తున్న అంశం 1984లో జరిగిన ప్లాట్ల విభజన చట్టబద్ధమేనా?

చట్టపరమైన విశ్లేషణలు, పాత పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు పరిశీలిస్తే ఆ విభజన చట్టబద్ధమైనదే అనే వాదన బలంగా వినిపిస్తోంది. అదే కోణంలో పరిశీలిస్తే ఇప్పటి వరకు ప్లాట్లు కొనుగోలు చేసినవారే అసలైన యజమానులని స్పష్టత వస్తోంది.

### 1984 విభజన ఎలా జరిగింది?

1980ల కాలంలో ఈ ప్రాంతం పూర్తిగా వ్యవసాయ భూమిగా ఉండేది. పట్టణ విస్తరణ భవిష్యత్తులో వస్తుందని భావించిన భూస్వాములు తమ భూములను నివాస ప్లాట్లుగా మార్చాలని నిర్ణయించారు.

కుటుంబ సభ్యుల మధ్య హక్కుల స్పష్టత తీసుకొచ్చారు

చట్టబద్ధంగా పంచాయితీ/రెవెన్యూ రికార్డుల్లో విభజన నమోదైంది

తర్వాత లేఅవుట్ రూపంలో ప్లాట్లుగా విభజించారు

కొనుగోలుదారులకు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల ద్వారా విక్రయించారు

ఈ ప్రక్రియలో జరిగిన ముఖ్యమైన విషయం ఏమిటంటే భూమి ముందుగా చట్టబద్ధంగా భాగాలుగా విడిపోయింది; తర్వాతే అమ్మకం జరిగింది.

అంటే అమ్మకం జరిగిన తేదీ కంటే ముందే యాజమాన్య హక్కులు స్పష్టంగా నిర్ణయించబడ్డాయి.

కొనుగోలు చేసినవారే యజమానులని ఎందుకు అంటున్నారు?

చట్టం ప్రకారం యాజమాన్యాన్ని నిర్ణయించడంలో ప్రధానంగా మూడు అంశాలు కీలకం:

1. మూల హక్కు :

1984లో విభజన జరిగిన తర్వాత ప్రతి భాగానికి వేర్వేరు హక్కులు ఏర్పడ్డాయి.

అంటే ఆ తరువాత అమ్మిన వ్యక్తి తన భాగాన్నే విక్రయించాడు ఇతరుల హక్కులను కాదు.

2. రిజిస్ట్రేషన్ ఆధారాలు

కొనుగోలు చేసినవారికి:

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు

పన్నుల చెల్లింపులు

వారసత్వ బదిలీలు

విద్యుత్, మున్సిపల్ కనెక్షన్లు లాంటివి దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి.

ఇవి యాజమాన్యాన్ని బలపరిచే ద్వితీయ ఆధారాలుగా చట్టం గుర్తిస్తుంది.

3. దీర్ఘకాల అనుభవ హక్కు (Possession + Enjoyment)

కొనుగోలుదారులు:

ఇళ్ల నిర్మాణం

నివాసం

పన్నుల చెల్లింపు చేసుకుంటూ 3040 సంవత్సరాలుగా ఆస్తిని వినియోగిస్తున్నారు.

ఇలాంటి సందర్భాల్లో చట్టం "దీర్ఘకాల అనుభవ హక్కు"ను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది.

### వివాదం ఎందుకు వచ్చింది?

కాలక్రమేణా భూముల విలువలు భారీగా పెరగడంతో పాత రికార్డులపై కొత్త అభ్యంతరాలు లేవనెత్తబడ్డాయి.

కొన్ని వర్గాలు:

అసలు విభజన సరైనది కాదని

అమ్మకాలు చెల్లవని

తిరిగి హక్కులు వస్తాయని వాదనలు ప్రారంభించాయి.

### కానీ ఇక్కడ ప్రధాన ప్రశ్న

విభజన చట్టబద్ధమైతే తర్వాత జరిగిన అమ్మకాలన్నీ కూడా చట్టబద్ధమే అవుతాయి.

చట్టపరమైన కోణం భూమి వ్యవహారాల్లో కోర్టులు సాధారణంగా ఈ సూత్రాన్ని అనుసరిస్తాయి:

"మూల విభజన చెల్లుబాటు అయితే, దాని ఆధారంగా జరిగిన తదుపరి రిజిస్ట్రేషన్లు కూడా చెల్లుబాటు అవుతాయి."

1984లో విభజన సరైనదిగా నిలిస్తే:

కొనుగోలుదారులు చట్టబద్ధ యజమానులు

తరువాతి అభ్యంతరాలు బలహీనమవుతాయి

దీర్ఘకాల స్వాధీన హక్కు మరింత బలపడుతుంది

ప్లాట్ యజమానుల వాదన

ప్లాట్ కొనుగోలు దారులు చెబుతున్నది సారాంశంగా ఇలా ఉంది:

మేము రిజిస్ట్రేషన్ ఆధారంగా కొనుగోలు చేశాం. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్నాం .ప్రభుత్వ సేవలు పొందుతున్నాం. ఇళ్లు నిర్మించుకున్నాం. అందువల్ల మేమే చట్టబద్ధ యజమానులం మాకు రక్షణ కావాలి అని వారు కోరుతున్నారు.




### సామాజిక ప్రభావం

ఈ కేసు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాదు.

### ఇది ఒక పెద్ద సూత్రాన్ని నిర్ధారిస్తుంది:

పాత రిజిస్ట్రేషన్ల భద్రత

ప్రజల పెట్టుబడుల రక్షణ

పట్టణాభివృద్ధిపై నమ్మకం

వందల కుటుంబాల భవిష్యత్తు ఈ నిర్ణయంపై ఆధారపడి ఉంది.

### తుది విశ్లేషణ

లభ్యమైన పత్రాలు, చరిత్ర, రిజిస్ట్రేషన్ ప్రక్రియల ఆధారంగా కనిపిస్తున్న ప్రధాన విషయం:

1984లో జరిగిన ప్లాట్ల విభజన చట్టబద్ధమైనదిగా పరిగణిస్తే

ఆ ప్లాట్లను కొనుగోలు చేసిన వారే అసలైన యజమానులు అవుతారు.

అందువల్ల వివాద పరిష్కారంలో కీలక అంశం ఒకటే

### మూల విభజన చెల్లుబాటు నిర్ధారణ.

అది స్పష్టమైతే ఈ వివాదం పెద్ద మొత్తంలో ముగిసే అవకాశం ఉందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### సారాంశం:

కొల్లూరు భూముల వ్యవహారం కేవలం భూమి వివాదం కాదు;

పాత రిజిస్ట్రేషన్ వ్యవస్థపై ప్రజల విశ్వాసానికి సంబంధించిన పరీక్షగా మారింది.

# సమర్ధవంతంగా పనిచేసి జిల్లాను ప్రగతి పథంలో నిలపండి

## రికార్డు స్థాయిలో ఒకే రోజు 26 మందికి పదోన్నతి కల్పించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు జిల్లానెల్లూరు కలెక్టరేట్(బి.యన్.యస్):–సమర్ధవంతంగా పనిచేస్తూ..జిల్లాను ప్రగతి పథంలో నిలపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు.

ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న 26 మందికి వివిధ హోదాలో పదోన్నతులు కల్పిస్తూ.. పదోన్నతుల ప్రొసీడింగ్స్ ప్రొసీడింగ్స్ ను కలెక్టర్ అందించారు.

సీనియర్ అసిస్టెంట్ నుండి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గా ఎనిమిది మంది, గ్రేడ్× గ్రామ రెవెన్యూ అధికారుల నుంచి సీనియర్ అసిస్టెంట్ హోదాకు 18 మంది..మొత్తం 26 మంది రెవెన్యూ సిబ్బందికి ఒకే రోజు రికార్డు స్థాయిలో పదోన్నతి కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదోన్నతులు పొందిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు. పదోన్నతి అంటే కేవలం హోదా మార్పు మాత్రమే కాదు, బాధ్యతలు కూడా పెరుగుతాయి. ప్రజల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడం మీ ప్రాథమిక కర్తవ్యం. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ, , ప్రజాసంబంధిత అంశాల్లో సమయపాలనతో సేవలు అందించాలి.

ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలి. నిజాయితీ, పారదర్శకత, సేవాభావంతో పనిచేసి శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే కొత్త బాధ్యతల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షిస్తున్నానని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయకుమార్, ఏవో విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

(సీనియర్ అసిస్టెంట్ నుండి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గా పదోన్నతి, నియమింపబడిన స్థలం వివరాలు)



తహసీల్దార్ కార్యాలయం, వెంకటాచలం లో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్. తనుజను తహసీల్దార్ కార్యాలయం, టి.పి. గూడూరు లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

తహసీల్దార్ కార్యాలయం, ఆత్మకూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె. పెంచలయ్యను తహసీల్దార్ కార్యాలయం, మర్రిపాడు లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

ఆర్‌డీఓ కార్యాలయం, ఆత్మకూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్‌కే. ఫిరోజ్‌ను స్పెషల్ తహసీల్దార్ (ఎల్.ఎ.), కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు లో స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

స్పెషల్ కలెక్టర్ (టి.జి.పి.), నెల్లూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్‌కే. సైరా భానును స్పెషల్ తహసీల్దార్ (ఎల్.ఎ.), కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు లో స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా, అలాగే తహసీల్దార్ కార్యాలయం, అల్లూరు లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

డీఎస్‌ఓ కార్యాలయం, నెల్లూరు లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వై. వంశీ కృష్ణను తహసీల్దార్ కార్యాలయం, అల్లూరు లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి. మోహన రూపను తహసీల్దార్ కార్యాలయం, వింజమూరు లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

స్పెషల్ కలెక్టర్ (టి.జి.పి.), నెల్లూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న టి. పద్మను తహసీల్దార్ కార్యాలయం, కోవూరు లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (టి.జి.పి.), రాపూర్ వద్ద స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కె. పెంచల బాబును తహసీల్దార్ కార్యాలయం, ఏ.ఎస్. పేట లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

(గ్రేడ్× గ్రామ రెవెన్యూ అధికారుల నుంచి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి, నియమింపబడిన స్థలం వివరాలు):

బుచ్చిరెడ్డిపాలెం మండలం బుచ్చి3 గ్రామానికి చెందిన బట్టు సుధాకర్‌ను ఆర్‌డీఓ కార్యాలయం, ఆత్మకూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. వెంకటగిరి మండలం బంగారుపేట గ్రామానికి చెందిన బొప్పూరు నాగేంద్ర కుమార్‌ను తిరుపతి జిల్లాకు కేటాయించారు. కొడవలూరు మండలం రెగడిచెలిక గ్రామానికి చెందిన తోట మురళీధర్‌ను తహసీల్దార్ కార్యాలయం, విడవలూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు.బుచ్చిరెడ్డిపాలెం మండలం మునులపూడి గ్రామానికి చెందిన రఘుపతి రావు కుళ్ళూరును తహసీల్దార్ కార్యాలయం, ఆత్మకూరు లో ఈఎస్‌ఏగా నియమించారు. వాకాడు మండలం నిడిగుర్తి గ్రామానికి చెందిన ఎర్రమత్తు కోటయ్యను తిరుపతి జిల్లాకు కేటాయించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని చెన్నకేశవ నగర్‌కు చెందిన చేవూరు అమరవతిని కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు.గూడూరు మండలం మిట్టముక్కూరు గ్రామానికి చెందిన దాసరి హనుమంతయ్యను తహసీల్దార్ కార్యాలయం, మర్రిపాడు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. గూడూరు మండలం వెండోడు గ్రామానికి చెందిన కొతపాటి పుల్లయ్యను తహసీల్దార్ కార్యాలయం, చిల్లకూరు మండలం లో నియమించారు. చెన్నూరు×× గ్రామానికి చెందిన శ్రీనివాసులు నాయుడు కరణంను ఆర్‌డీఓ కార్యాలయం, గూడూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు.వాకాడు మండలం పుదిరాయడొరువు గ్రామానికి చెందిన అరికట్ల సురేంద్రను తిరుపతి జిల్లాకు కేటాయించారు. మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన కాంచి చంద్రశేఖర్‌ను ఎస్‌డీసీ (టి.జి.పి.) కార్యాలయం, రాపూరు, నెల్లూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. గూడూరు మండలం చెన్నూరు××2 గ్రామానికి చెందిన వరిగొండ సురేంద్రనాథ్‌ను తిరుపతి జిల్లాకు కేటాయించారు.టి.పి. గూడూరు మండలం వరకవిపూడి గ్రామానికి చెందిన యేతూరు మధన్ మోహన్ రెడ్డిని తహసీల్దార్ కార్యాలయం, దుత్తలూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. రాపూరు మండలం సంక్రాంతిపల్లి గ్రామానికి చెందిన కన్నేదారి రవిశేఖర్‌ను చేజర్ల మండలంలో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామానికి చెందిన కాకుటూరు శ్రీహరిని కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు.నెల్లూరు రూరల్ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామానికి చెందిన పులి దొరసనమ్మను ఎస్‌డీసీ ఎస్ఎస్‌పి, ఆత్మకూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. కలువోయ మండలం కలువోయ2 గ్రామానికి చెందిన చలమచర్ల సునయనను తహసీల్దార్ కార్యాలయం, కలువోయ లోనే సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి ఇచ్చారు. చిట్టమూరు మండలం చిల్లమూరు గ్రామానికి చెందిన వీఆర్‌ఓను కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు.

# తెలంగాణను అప్పుల పాతాళానికి తొక్కిన రేవంత్ సర్కార్" డాక్టర్ శ్రవణ్ దాసోజు నిప్పులు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అంకెల గారడీతో మోసం చేస్తూ, రాష్ట్రాన్ని కోలుకోలేని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు ధ్వజమెత్తారు. జనవరి 2026 వరకు ఉన్న CAG (కాగ్) రిపోర్టును సాక్ష్యంగా చూపిస్తూ, రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న "ఆర్థిక దగా"ను ఆయన బట్టబయలు చేశారు.

ఆదాయం అంతా ఆభాసం.. బడ్జెట్ ఒక అబద్ధం!

"కాంగ్రెస్ పెట్టిన బడ్జెట్ ఒక అద్భుత దీపం కాదు.. అది ప్రజలను తప్పుదోవ పట్టించే ఒక అబద్ధాల పుట్ట," అని శ్రవణ్ దాసోజు మండిపడ్డారు.

లెక్కల గారడీ: రూ .2,29,720 కోట్ల ఆదాయం వస్తుందని బడాయిలు చెప్పి, జనవరి నాటికి తెచ్చింది కేవలం రూ .1,38,371 కోట్లు మాత్రమే (అంటే 60%!).

"ఏడాది ముగియడానికి రెండు నెలల ముందే 40% లోటు ఉందంటే.. ఇది పరిపాలన వైఫల్యం కాదు, ప్రజలను మోసం చేయడానికి గీసిన పక్కా ప్లాన్. లేని సంపదను ఉన్నట్లు చూపిస్తూ కాగితాల మీద కోట్లు కుమ్మరిస్తున్నారు."

రియల్ ఎస్టేట్ ఖతం.. ఎక్సైజ్ ఖాళీ!

'ఫ్యూచర్ సిటీ' అంటూ ఊదరగొడుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు అసలు పొంతనే లేదని ఆయన ఎద్దేవా చేశారు.

రియల్ ఎస్టేట్ కుదేల్: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా రూ .19,087 కోట్లు వస్తాయని ఆశ పెట్టి, కేవలం రూ .12,345 కోట్లే రాబట్టారు. పెట్టుబడిదారులకు ఈ ప్రభుత్వం మీద నమ్మకం పోయిందని చెప్పడానికి ఇదే నిదర్శనం.

ఎక్సైజ్ ఫెయిల్యూర్: కనీసం మద్యం ఆదాయాన్ని కూడా సరిగ్గా అంచనా వేయలేని అసమర్థ స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. గతేడాది కంటే ఆదాయ శాతం పడిపోవడం వీరి చేతకానితనానికి పరాకాష్ట.

ఢిల్లీ యాత్రలు.. ఫోటో షూట్లకే పరిమితం!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వేస్తున్న ప్రదక్షిణలపై శ్రవణ్ ఘాటుగా స్పందించారు.

గ్రాంట్లు సున్నా: రూ .22,782 కోట్ల గ్రాంట్లు వస్తాయని ఆశపడితే, తెచ్చింది కేవలం రూ .4,213 కోట్లు (18% మాత్రమే).

"ఢిల్లీకి వెళ్లేది రాష్ట్ర ప్రయోజనాల కోసమా? లేక కేవలం ఫోటో షూట్ల కోసమా? 'బడే భాయ్' అంటూ మోదీ చుట్టూ తిరిగినా, పైసా నిధులు తేవడంలో సీఎం ఫెయిల్ అయ్యారు. ఖజానా ఖాళీ చేసి, ఢిల్లీలో టూరిజం చేస్తున్నారా?"

అప్పుల విస్ఫోటనం: పిల్లల భవిష్యత్తు తాకట్టు!

అత్యంత భయంకరమైన విషయం అప్పుల కుప్ప అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

చట్టం ఉల్లంఘన: అసెంబ్లీలో రూ .54,009 కోట్ల అప్పుకు అనుమతి తీసుకుని, జనవరి నాటికే రూ .69,148 కోట్లు అప్పు చేసేశారు (అంటే 128%).

"అప్పుల పరిమితిని దాటేసి, తెలంగాణ భవిష్యత్తును అంగట్లో పెట్టారు. అభివృద్ధి కోసం కాదు, కేవలం జీతాలు ఇవ్వడానికి, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు తెస్తూ రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారు."

తెలంగాణ ప్రజల పక్షాన డిమాండ్లు:

1. శ్వేతపత్రం విడుదల చేయాలి: ఆదాయం ఎందుకు తగ్గిందో, బడ్జెట్ అంచనాలు ఎందుకు తప్పాయో ప్రజలకు చెప్పాలి.
2. అప్పుల వివరణ: పరిమితికి మించి చేసిన అప్పులపై బహిరంగ వివరణ ఇవ్వాలి.
3. ప్రాజెక్టుల నిధులు: మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ, రైతుబంధు, ఆరు గ్యారంటీలకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారో స్పష్టం చేయాలి.
4. ఆర్థిక క్రమశిక్షణ: జీఎస్టీ , ఎక్సైజ్ ఆదాయం పెంచేందుకు ఉన్న ప్లాన్ ఏంటో బయటపెట్టాలి.

"తెలంగాణకు కావాల్సింది నిజాయితీతో కూడిన బడ్జెట్.. అప్పులతో ఊపిరాడనివ్వని పాలన కాదు. రేవంత్ మార్క్ మోసాలను ప్రజలు గమనిస్తున్నారు," అని డాక్టర్ శ్రవణ్ దాసోజు హెచ్చరించారు

# ల‌డ్డూ క‌ల్తీ పాపం జ‌గ‌న్‌దే.. నైతిక బాధ్యత వహించాలి!

## అమలాపురంలో గర్జించిన కూటమి నేతలు



అమలాపురం..తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రతపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నైతిక బాధ్యత వహించాలని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం అమలాపురంలో కూటమి నాయకులు అమలాపురం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగన్ ప్రభుత్వ వైఫల్యాలను, తిరుమల పవిత్రతను దెబ్బతీసిన తీరును మంత్రి సుభాష్ డార్క్ రూమ్ పాలన చేసిన జగన్ చీకటి రాజకీయాలు మానుకోవాలన్నారు.

ముఖ్య నాయకుల వ్యాఖ్యలు:

గంటి హరీష్ బాలయోగి (ఎంపీ): "151 సీట్ల నుండి 11 సీట్లకు దిగజారినా జగన్ తీరు మారలేదు. సాక్షాత్తూ భగవంతుడి ప్రసాదం విషయంలోనూ అబద్ధాలు ఆడుతూ భక్తులను మోసం చేస్తున్నారు."

అయితాబత్తుల ఆనందరావు (ఎమ్మెల్యే): "గత ఐదేళ్ల జగన్ పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయి. తిరుమల పవిత్రతను కాపాడటంలో విఫలమైన వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్పారు." మాడ వీధుల్లో చెప్పులు వేసుకుని తిరిగి భక్తుల మనో భావాలను దెబ్బ తీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ఈసారి 11 కాదు ఒకటే సీటు నీకు వస్తుందని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు.

దాట్ల బుచ్చిబాబు (ఎమ్మెల్యే): "వైసీపీ నాయకులు దేవుడిని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలిపెట్టే ప్రసక్తి లేదు."

పేరాబత్తుల రాజశేఖర్ (ఎమ్మెల్సీ): "అలిపిరి వద్ద మద్యం బాటిల్స్ పెట్టి అల్లరి చేసిన చరిత్ర కరుణాకర్ రెడ్డి అనుచరులది. వీరి అరాచకాలను ఆ వేంకటేశ్వర స్వామే చూసుకుంటాడు."

గుత్తుల సాయి (టీడీపీ జిల్లా అధ్యక్షులు): "ప్రతిపక్ష హోదా కోసం జగన్ భిక్షాటన చేస్తున్నారు. డార్క్ రూమ్ పాలనతో రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేసిన వైసీపీ, ఇప్పుడు తప్పును కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది."

బిజెపి నాయకులు మోకా సుబ్బారావు

అంతర్వేదిలో రథాన్ని తగులు పెట్టించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని మోకా సుబ్బారావు మండిపడ్డారు. వైసీపీ మానసిక స్థితి రోజురోజుకూ దిగజారుతోందని, ఇప్పటికైనా తప్పు ఒప్పుకుని భక్తులకు క్షమాపణ చెప్పాలని నాయకులు హితవు పలికారు...

# లక్ష్యాలకు అనుగుణంగా వేసవి సీజన్లో అభివృద్ధి పనులు:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- పట్టణంలో అభివృద్ధి పనుల ప్రగతి పై.... మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశమైన ఎమ్మెల్యే
- స్పెషల్ గ్రాంట్,CRDA నిధులతో...సంతృప్తికరంగా అభివృద్ధి కార్యక్రమాలు: ఎమ్మెల్యే రాము
- డివైడర్లపై గ్రీనరీ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే....
- అమృత్ 2.0 కింద రూ.110కోట్లతో వాటర్ సప్లై ప్రాజెక్టుకు టెండర్లు పూర్తి: ఎమ్మెల్యే
- UIDF పథకం ద్వారా డ్రైనేజీల అభివృద్ధికి భారీగా విడుదల కానున్న నిధులు: ఎమ్మెల్యే
- వేసవి పూర్తయ్యే లోపు బైపాస్ రోడ్డులో.... డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే
- రానున్న రోజుల్లో గుడివాడ అభివృద్ధికి...పట్టాలు ఎక్కనున్న మరిన్ని ప్రాజెక్టులు:ఎమ్మెల్యే రాము



గుడివాడ ఫిబ్రవరి 22: ప్రస్తుత వేసవి సీజన్లో లక్ష్యాలకు అనుగుణంగా గుడివాడ పట్టణంలో అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వాటర్ ప్రాజెక్ట్, డ్రైనేజీల అభివృద్ధికి అమృత్ 2.0,UIDF కింద పెద్ద ఎత్తున విడుదల కానుండటంతో పాటుగా....మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు పట్టాలెక్కనున్నట్లు ఆయన తెలిపారు.

గుడివాడ పురపాలక సంఘ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో సమీక్ష సమావేశం అయ్యారు. పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కమిషనర్ సింహాద్రి మనోహర్, అధికారులు పాల్గొని అభివృద్ధి నివేదికలను ఎమ్మెల్యే రాముకు వివరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ స్పెషల్ ఫండ్, సి ఆర్ డి ఏ, ఇతర నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు.... ఏరియాల వారిగా ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు.గుడివాడ పట్టణంలోని డివైడర్ లపై ఉన్న గ్రీనరీ నిర్వహణపై ఎమ్మెల్యే రాము అసంతృప్తి వ్యక్తం చేశారు.

నిబంధనల ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ల బిల్ ఫైల్ సిద్ధం చేసి పంపితే.... ఉన్నత స్థాయిలో మాట్లాడి కాంట్రాక్టర్లకు నిధులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటానని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.

ప్రధానంగా శాఖల మధ్య సమన్వయం చేసుకుంటూ, వేసవి సీజన్లో లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా ప్రణాళిక బద్ధ చర్యలు తీసుకోవాలని సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... వర్షాకాలం సీజన్ ప్రారంభమయ్యే లోపు ప్రత్యేక శ్రద్ధతో

సీసీ డ్రెయిన్లు, కల్వర్టులు,రహదారుల నిర్మాణం,పలు అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా తీసుకోవాల్సిన చర్యలపై నేడు సమావేశం నిర్వహించామన్నారు.

అభివృద్ధి పనుల వేగవంతం, గ్యాంగ్ వర్క్ ల ద్వారా డ్రైనేజీలలో చెత్త తొలగింపు, తదితర ప్రజా సమస్యలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.

ప్రభుత్వ స్పెషల్ గ్రాండ్ నిధులు రూ.10కోట్లతో న్యూ ఇందిరా కాలనీ,1, 2, 3, 5, 11, 25 వార్డులలో అభివృద్ధి పనులు పూర్తి కాగా, ధనియాల పేట, వాంబే కాలనీలో పనులు జరుగుతున్నట్లు చెప్పారు.

సి.ఆర్డి.ఏ.రూ.8 కోట్ల నిధులతో ఐ లవ్ గుడివాడ, పీవీ జెండా పాయింట్ బ్యూటిఫికేషన్ పనులు పూర్తికాగా, చిన్న కార్ల స్టాండ్, ఆర్డీవో కార్యాల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు.

వేసవి సీజన్ పూర్తయ్యేలోపు బైపాస్ రోడ్డు డ్రైన్ నిర్మాణంతో పాటుగా, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. టిడ్కో కాలనీలో ట్యాంకర్ల వినియోగాన్ని తగ్గించి,నేరుగా వాటర్ ట్యాంకుల్లోనే మున్సిపల్ పైపుల ద్వారా నీటిని నింపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఇక అమృత్ 2.0 పథకం కింద రూ. 110 కోట్లతో వాటర్ సప్లై ప్రాజెక్టుకు టెండర్లు ప్రక్రియ పూర్తయినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.

UIDF పథకం ద్వారా పట్టణంలోని డ్రైనేజీల అభివృద్ధికి భారీగా నిధులు రానున్నాయని, నిధులకు సంబంధించి డి పి ఆర్ కూడా తయారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. మున్సిపల్ డి.ఇ సతీష్ చంద్ర, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు,ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం





నెల్లూరు జిల్లా సైదాపురం (బి.యన్.యస్):-నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సైదాపురం మండల కేంద్రంలోని జగనన్న కాలనీ రాపూర్ రోడ్డుపై ఈ ప్రమాదం జరిగింది. చిమ్మచీకట్లో రోడ్డుపై నిలిపిన కంకర లోడుతో ఉన్న లారీని వెనుక నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు బంకాపూరి శశి (22), తోటకూర సంతోష్ (22)గా గుర్తించారు. వీరు చాగణం గ్రామానికి చెందిన వారిగా సమాచారం. ఢీకొన్న తీవ్రతకు యువకులు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,సైదాపురం యస్.ఐ. క్రాంతికుమార్ ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వానరాలకు ఉందో ఆహార సేకరణ కేంద్రం..




మెదక్ జిల్లా నర్సాపూర్‌లో వానరాలకు ఆహార సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మెదక్–హైదరాబాద్ జాతీయ రహదారి (795–డి)పై నర్సాపూర్ అటవీ మార్గంలో ప్రయాణికులు, వాహన చోదకులు వేసే ఆహారం కోసం వందల సంఖ్యలో కోతులు రోడ్డుకు ఇరువైపులా వేచి చూస్తుంటాయి. ఈ సమయంలో అవి ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడుతున్నాయి. వాహనాలకు అవి అడ్డొస్తుండగా.. ప్రజలూ ప్రమాదాలకు గురవుతున్నారు.

ఈ నేపథ్యంలో అటవీశాఖ సహకారంతో ఓ సంస్థ మెదక్ జిల్లా నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని అర్బన్ పార్కు వద్ద కోతుల ఆహార సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రంలో ఆహార దాతలు, సందర్శకులు అందించే ఆహారాన్ని సేకరించి వానరాలకు చేరవేస్తున్నారు. కోతులు తిరిగి అడవి లోపలికి వెళ్లేలా చేయడమే దీని ఉద్దేశం. ఈ మేరకు వాటి సహజ ఆవాసాలను తిరిగి సృష్టించి.. అక్కడ అవి స్వేచ్ఛగా జీవించేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనికి సమీపంలో ఏడాదంతా ఆహారం అందేలా 21 రకాల విభిన్న అటవీ ఫల వృక్షాలనూ పెంచుతున్నారు.

# క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుంది

## తిరుపతి కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్




అమరావతి ఫిబ్రవరి : క్రీడల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని, నైపుణ్యం గల విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడలలో పాల్గొంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

ఆదివారం ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి శాప్ చెస్ లీగ్ ముగింపు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా విజేతలకు సర్టిఫికెట్ లు, మెడల్స్ ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్నదని, తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో బాస్కెట్ బాల్, బాడ్మింటన్, రైఫిల్ షూటింగ్ కోసం గతం కంటే మెరుగైన వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శాప్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన చెస్ పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు తిరుపతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా క్రీడలకు మరింత మెరుగ్గా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆటలు విద్యార్థులలో పోటీతత్వంతో పాటు వారిలో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తోడ్పాటును అందిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కృషి చేయాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అతి తక్కువ జనాభా ఉన్న దేశాలలో ఎక్కువ శాతం ఒలింపిక్స్ విజేతలుగా నిలుస్తున్నారని, దాదాపు 150 కోట్ల జనాభా ఉన్న భారతందేశం నుండి మరిన్ని పథకాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో విలువిద్య క్రీడాకారులు, తమిళనాడు నుండి చెస్ క్రీడాకారులతో పాటు మన తెలుగు రాష్ట్రాల నుండి పి.వి.సింధు, సైనా నెహ్వాల్ లాంటి క్రీడాకారులు పథకాలు సాధించారన్నారు. తల్లిదండ్రులు క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆఫీసర్. ఎన్. శశిధర్, సిబ్బంది, తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ సభ్యులు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సభ్యులు, క్రీడాకారులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల ఆందోళన



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన గొడవపై బాధితులు నేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గొడవలో తమ కుటుంబ సభ్యులను విచక్షణారహితంగా కొట్టారని చంటి బిడ్డను ఎత్తుకొని తనను తోచినందుకే కింద పడ్డానని దీంతో తమ 3 నెలల చంటి బిడ్డ అస్వస్థతకు గురై ఈరోజు మృతి చెందిందని బాధితురాలు చంద్రకళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దైవదర్శనానికి వెళుతుండగా జాతర నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి తమను అకారణంగా దూషించి తోచినందుకే కింద పడ్డామని అస్వస్థకు గురైన తమ కూతురు రెండు రోజుల తర్వాత మృతి చెందిందని బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. శ్రీనివాస్ రెడ్డి తో పాటు మధు, శ్రీకాంత్ రెడ్డి, మరి కొంతమంది కలిసి దాడి చేసి తమ కుటుంబ సభ్యులను విచక్షణారహితంగా కొట్టి హింసించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమను కొట్టడంతో పాటు తమపైనే తప్పుడు ఫిర్యాదు చేసి ఇబ్బందులకు గురి చేశారని బాధితులు పేర్కొన్నారు. తప్పుడు ఫిర్యాదు పై తమ కుటుంబ సభ్యులపై ఐదు మంది పై కేసు కూడా నమోదు అయిందని పేర్కొంది. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అన్యాయంగా తమను కొట్టడమే కాకుండా కులం పేరుతో దూషించి అవమానకరమైన మాటలతో మమ్ములను కించపరిచారని పేర్కొన్నారు. ఈ సంఘటన పై పోలీసులు విచారించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## అనంత రాజమ్మ స్మారక గోల్డ్ మెడల్‌ను శృతి మండాకు అందజేస్తున్న ఓయూ లా కాలేజ్ డీన్ & హెచ్‌ఓడీ ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వరులు.

### ఘనంగా విశ్వ భారతి కాలేజ్ ఆఫ్ లా 2026 గ్రాడ్యుయేషన్ డే




హైదరాబాద్: నేటి సవాళ్లను, ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిణామాలను ఎదుర్కొనేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని ఓయూ లా కాలేజ్ డీన్ & హెచ్‌ఓడీ ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వరులు పేర్కొన్నారు. ముత్తంగి, పటాన్ చెరు మండలంలోని విశ్వ భారతి కాలేజ్ ఆఫ్ లా లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రతి క్లయింట్‌ను గౌరవంతో చూడాలి, వారి సమస్యలను సహనంతో వినాలి, సమగ్రంగా అర్థం చేసుకుని పరిష్కారం చూపాలన్నారు. న్యాయ వృత్తిలో విజయం సాధించాలంటే కష్టపడి రోజుకు 18 గంటలు పనిచేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. న్యాయవృత్తిని కేవలం ఆర్థిక లాభం కోసం కాకుండా సేవాభావంతో ఆచరించాలని సూచించారు. నిరంతర అధ్యయనం ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన అన్నారు.

20222025 విద్యా సంవత్సరంలో న్యాయవిద్యను పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. మొత్తం 150 మంది విద్యార్థులు పట్టాలు అందుకున్నారు.

గౌరవ అతిథి ప్రొఫెసర్ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ, న్యాయవిద్యను ఎంచుకుని తమ పిల్లలను ఈ రంగంలో ముందుకు తీసుకువచ్చిన తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాలపై ఎటువంటి ఫిర్యాదులు లేవని, విద్యార్థులు తమ వృత్తి జీవితాన్ని సమాజహితం వైపు దారి మళ్లించి, తమ కెరీర్ అభివృద్ధితో పాటు సమాజానికి సేవ చేసి, తమ విద్యాసంస్థకు తిరిగి ఋణం తీర్చాలని సూచించారు.

ఈ సందర్భంగా 20222025 విద్యా సంవత్సరానికి సంబంధించిన "అనంత రాజమ్మ స్మారక అవార్డులు" ప్రదానం చేశారు. శృతి మండా గోల్డ్ మెడల్ అందుకున్నారు. శైలజ కొండాపురం సిల్వర్ మెడల్ అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని, అధ్యాపకులు గురుమూర్తి, తేజస్రీ, కీర్తి, రమ్యశ్రీ పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫోటోలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో ఒక గర్వకారణమైన, మరపురాని ఘట్టంగా నిలిచింది.

# పరమ పవిత్రం లడ్డు ప్రసాదం

**తిరుమల నెయ్యి తనిఖీకి ఆధునిక పరికరాలు.**

**రుజీ వాసనను పసిగట్టే విధంగా ప్రత్యేక ల్యాబ్.**

**-నెయ్యిలో సూక్ష్మస్థాయిలో నాణ్యత తగ్గినా గుర్తించే ఈ టంగ్- ఈ నోస్ యంత్రాలు!**

**-తిరుమలలో రూ. 25 కోట్లతో ఏర్పాటువుతున్న అత్యాధునిక ఫుడ్ ల్యాబ్ కు ఫ్రాన్స్ నుంచి దిగుమతి**

**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



అమరావతి ,బిఎన్ఎస్ : భక్తులు పవిత్రంగా భావించే లడ్డుని తయారు చేసేందుకు అత్యాధునిక ఫుడ్ ల్యాబేటరీ సేవలు త్వరలో అందుబాటులోనికి తీసుకురాబోతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. భక్తులకు సురక్షితమైన, మంచి నాణ్యత కలిగిన ప్రసాదాలు, ఆహారం అందించేందుకు వీలుగా ఈ ల్యాబ్ను అత్యాధునిక పరికరాలు/యంత్రాలతో సిద్ధం చేస్తున్నారు. రూ.25 కోట్లతో ఏర్పాటవుతున్న ఈ ల్యాబ్లో స్వామి వారి ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, బాదంపప్పు, శనగలు, చక్కెర, యాలకులు, పసుపు, కారం వంటి ఆరవై రకాల ముడిసరకులు, ప్రసాదాల నాణ్యతను పరీక్షిస్తారని చెప్పారు. తిరుమలలోని ఫుడ్ ల్యాబ్రేటరీ ఏర్పాటు పనులు 90% వరకు పూర్తయ్యాయని మంత్రి చెప్పారు. ఈ ల్యాబ్ కార్యకలాపాలు వచ్చేనెల నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించారు. కల్తీని నెయ్యిని దృష్టిలో ఉంచుకుని ఈ ల్యాబ్లో ప్రత్యేకంగా ఈ-టంగ్ అండ్ ఈ- నోస్ (ఎలక్ట్రానిక్ నోరు- ఎలక్ట్రానిక్ ముక్కు) మిషన్లను రూ.3.5 కోట్ల వ్యయంతో సమకూర్చబోతున్నామని పేర్కొన్నారు. నెయ్యి నాణ్యతలో అత్యంత సూక్ష్మస్థాయిలో లోపం ఉన్నా... ఈ-టంగ్ అండ్ ఈ-నోస్ యంత్రాలు పసిగడతాయని తెలిపారు. ఇవి అందుబాటులోనికి తెచ్చేందుకు మే వరకు సమయం పట్టే అవకాశం ఉందని సూత్రప్రాయంగా మంత్రి సత్యకుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

**అక్టోబరు, 2024లో ఎఫ్ఎస్ఎస్ఐతో కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి..!**

ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు ఆదేశాలు అనుసరించి తిరుమలలో ల్యాబ్ ఏర్పాటుపై భాజపా జాతీయ నాయకుడు, రాష్ట్ర మంత్రి వైద్య, ఆరోగ్య శాఖ శ్రీ సత్యకుమార్ తనకున్న పరిచయాలతో కేంద్రంతో ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరిపారు. ఈ మేరకు ఫుడ్సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ.23 కోట్లను మంజూరుచేసింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, ఎఫ్ఎస్ఎస్ఏఐ మధ్య ఒప్పందం అక్టోబరు 8, 2024న మంత్రి శ్రీ సత్యకుమార్ సమక్షంలో ఢిల్లీలో జరిగింది. అధికారులు తిరుమలలోని పిండిమిల్లు ఆవరణలో ఉన్న 12,000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన పాత రెండు అంతస్తుల భవనాన్ని కేటాయించారు. దీనిని ఫుడ్ల్యాబేటరీగా తీర్చిదిద్దే పనులు కిందటేడాది జులైలో ప్రారంభమయ్యాయి.

**50 పరికరాలు/యంత్రాలతో విరివిగా నాణ్యత పరీక్షలు**

ఈ ల్యాబ్లో మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ, సెన్సరీ విభాగాల్లో నమూనాల పరీక్షలు జరగనున్నాయి ప్రసాదాలు, ఆహార పదారాలు, నీరు, ముడిసరకుల నాణ్యతను పరీక్షిస్తారు. ప్రసాదాలు, వాటికి వినియోగించే ముడిసరకుల్లో పురుగు మందుల అవశేషాలు, భారలోహాలు, క్రిమీకీటకాలు, యాంటీబయాటిక్స్ వంటి వాటి నమూనాలను ఈ ల్యాబ్లో పరీక్షిస్తారు. ఆహార పదార్థాలు, ప్రసాదాల్లో 200 రకాల పురుగు మందుల అవశేషాలు గుర్తించే సామర్థ్యం కలిగిన యంత్రాలు ఈ ల్యాబ్ ద్వారా అందుబాటులోనికి వస్తున్నాయి. ఈ ల్యాబ్లో తితిదే జలప్రసాదాల నమూనాలను కూడా పరీక్షిస్తారు. వీటి అన్నింటి కోసం మొత్తం 50 రకాల పరికరాలు/యంత్రాలు ఈ ఫుడ్ ల్యాబ్రేటరీలో ఉంటాయి. ఈ ల్యాబ్ నిర్వహణ కోసం వివిధ హోదాల్లో కలిపి 40 మంది ఉద్యోగులను వైద్య ఆరోగ్య శాఖ, తితిదే సంయుక్తంగా అందుబాటులోనికి తెస్తున్నాయి. ఈ ల్యాబ్ కార్యకలాపాలపై మరో ఒప్పందం వైద్య ఆరోగ్య శాఖ, తితిదే మధ్య త్వరలో జరగనుంది. తిరుమల వంటి పుణ్యక్షేత్రాల్లో ల్యాబ్ల ఏర్పాటుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ వివిధ రాష్ట్రాలతో ఒప్పందాలు చేసుకుంది. అయితే ఏపీలో మాత్రమే తొలిసారిగా ఓ పుణ్యక్షేత్రంలో ల్యాబ్ అత్యాధునిక వసతులతో రాబోతుంది.

**ఫ్రాన్స్ నుంచి ఈ-టంగ్ అండ్ ఈ-నోస్ యంత్రాలు!**

ఫ్రాన్స్లో తయారయ్యే ఈ యంత్రాన్ని తిరుమలలోని ఫుడ్ ల్యాబ్రరీలోనూ సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ఇవి అందుబాటులో ఉన్న ల్యాబరేటరీలు దేశ వ్యాప్తంగా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. మనిషి ముక్కు ద్వారా వాసన, నోటి ద్వారా రుచి ఎలా చూస్తారో ఈ యంత్రాల ద్వారా ప్రసాదాలు, ఆహార పదార్థాలు, వాటి తయారీకి వినియోగించే ముడిసరకులను పరీక్షించేందుకు వీలుంది. తిరుమలలో కల్తీ నెయ్యి ఘటనను దృష్టిలో ఉంచుకుని మంత్రి శ్రీ సత్యకుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం ఈ మిషన్ కొనుగోలుకు అవసరమైన రూ.3.5 కోట్లను అదనంగా ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ-టంగ్, ఈ-నోస్ యంత్రాల వినియోగానికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్లు కూడా ఫ్రాన్స్ నుంచి వస్తాయి.

# శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో 'ఆచార్య ప్రశిక్షణ వర్గ' ముగింపు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 160కి పైగా పాఠశాలలను నిర్వహిస్తూ, విద్యార్థులకు భారతీయ సంస్కృతి, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆచార్య ప్రశిక్షణ వర్గ' (ఉపాధ్యాయ శిక్షణ తరగతులు) ఘనంగా ముగిశాయి.

హైదరాబాద్‌లోని శ్రీ శారదాధామము వేదికగా జరిగిన ఈ శిక్షణ కార్యశాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులు విచ్చేసి ఆచార్యులకు దిశానిర్దేశం చేశారు.

ముఖ్య అతిథుల సందేశం::

కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రను కొనియాడారు:

పతకమూరి శ్రీనివాస రావు (రాష్ట్ర సంఘటన కార్యదర్శి): ఆచార్యులకు మార్గదర్శనం చేస్తూ, కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా విద్యార్థులలో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని గుర్తుచేశారు. నిరంతరం నేర్చుకునే తత్వమే ఆచార్యులను ఉత్తమ గురువులుగా నిలబెడుతుందని పేర్కొన్నారు.

తిరుపతి రావు (రాష్ట్ర అధ్యక్షులు): విద్యాపీఠం లక్ష్యాలను వివరిస్తూ, సాంకేతికతతో పాటు సంప్రదాయ విలువలను జోడించి బోధన సాగాలని పిలుపునిచ్చారు.

కృష్ణమాచార్యులు (రాష్ట్ర అకాడమిక్ ఇంచార్జ్): విద్యా విధానంలో వస్తున్న మార్పులు, ఆధునిక బోధనా పద్ధతులపై ఆచార్యులకు అవగాహన కల్పించారు.

విలువల విద్యా యజ్ఞం

తెలంగాణలోని మారుమూల ప్రాంతాల వరకు విస్తరించిన ఈ పాఠశాలలు, విద్యను ఒక వ్యాపారంగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా భావిస్తున్నాయి. ఈ శిక్షణ తరగతుల ద్వారా ఆచార్యులు తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడమే కాకుండా, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ఎలా తీర్చిదిద్దాలో ప్రయోగాత్మకంగా తెలుసుకున్నారు.




# చైతన్యపురిలో అనుపమ సందడి



హైదరాబాద్ చైతన్యపురిలో సినీ నటి అనుపమ పరమేశ్వరన్ సందడి చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఓ జ్యూవెలరీ షోరూంను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూంలోని ఆభరణాల కలెక్షన్‌ను ఆమె పరిశీలించారు. ప్రారంభోత్సవానికి అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనుపమతో ఫొటోలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

# నాని-సుజిత్ మూవీలోకి ఇద్దరు బాలీవుడ్ భామలు..





నేచురల్ స్టార్ నాని తాజాగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ది ప్యారడైజ్ సినిమాలో మాస్ అవతారంలో కనిపించబోతున్నాడు. క్లాస్ చిత్రాల హీరోగా పేరొందిన నాని, ఇప్పుడు పూర్తిగా మాస్ పాత్రల్లో ప్రయత్నిస్తున్నారు. 'దసరా' మరియు 'హిట్ 3' విజయాల తరువాత ఈ ప్రయత్నం మరింత ఆసక్తికరంగా మారింది. సినిమా షూటింగ్ పూర్తి కాకముందే, నాని తదుపరి చిత్రానికి 'ఓజీ' ఫేమ్ దర్శకుడు సుజిత్ తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ కొత్త యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నాని సరసన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. పాన్ ఇండియా ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి త్రిప్తిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. అంతేకాక, మరో కీలక పాత్రలో అలనాటి అతిలోక సుందరి మాధురి దీక్షిత్ ను సంప్రదించినట్లు టాక్ వినిపిస్తోంది. ఆమె పాత్ర నాని తల్లి పాత్రనా లేక మరో కీలక పాత్రనా అనే విషయం ఇంకా సస్పెన్స్‌గా ఉంది. ఒకవేళ మాధురి దీక్షిత్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఇది ఆమె తొలి తెలుగు సినిమా అవుతుంది. సుజిత్, నానిని ఇప్పటివరకు చూడని విధంగా స్టైలిష్‌గా ప్రదర్శించడానికి భారీ ప్లాన్ సిద్ధం చేశాడట. ఈ వార్తలపై అధికారిక ప్రకటన త్వరలో రాబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

# 'జై హనుమాన్' మొదలైంది..



సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'జై హనుమాన్' ఒకటి. ఎప్పుడో ప్రకటించిన ఈ సినిమా.. పట్టాలెక్కేందుకు ఆలస్యమవుతూ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు హంపీలోని అంజనాద్రి బెట్ట వేదికైంది. రిషబ్‌శెట్టి దంపతులు , తేజ సజ్జా , దర్శకుడు ప్రశాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు. సంబంధిత వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.ఇతిహాసంతో కూడిన సూపర్‌హీరో మూవీ 'హను-మాన్'కు 'జైహనుమాన్' సీక్వెల్. ఈ రెండూ 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో భాగమే. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏంటి? దాన్ని నిలబెట్టుకోవడానికి ఏం చేశాడు? అన్న నేపథ్యంతో 'జై హనుమాన్' రూపొందుతోంది. ఈ సినిమాలో ఆంజనేయ స్వామిగా రిషబ్‌శెట్టి నటిస్తున్నారు. 'హను-మాన్'లో హనుమంత్‌గా నటించిన తేజ సజ్జా ఈ చిత్రంలోనూ అదే పాత్రలో కనిపించనున్నారు. మరో హీరో రానా దగ్గుబాటి ఓ కీలక పాత్ర పోషించే అవకాశాలున్నట్లు చర్చ జరుగుతోంది.



# 'మా ఇంటిబంగారం' రిలీజ్ అప్పుడే

గతేడాది 'శుభం'లో అతిథి పాత్రతో అలరించిన సమంత.. ఈ వేసవిలో థ్రిల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'మా ఇంటిబంగారం' . ఈ సినిమా విడుదల తేదీ తాజాగా ఖరారైంది. మే 15న రిలీజ్ చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా సమంత ప్రకటించారు.

దర్శకురాలు నందినిరెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సమంతతోపాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య నటిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తుండటం విశేషం. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. అందులో.. కుటుంబ సంప్రదాయాలకు విలువ ఇచ్చే కోడలి పాత్రలో అమాయకంగా కనిపిస్తూనే.. మరోవైపు యాక్షన్‌తో అదరగొట్టారు సమంత. నందిని- సమంత కాంబోలో ఇంతకుముందు 'జబర్‌దస్త్', 'ఓ బేబీ' సినిమాలొచ్చిన సంగతి తెలిసిందే.

మరోవైపు, మే 15న 'న్యూటన్స్ థర్డ్ లా' విడుదల కానుంది. కర్మ సిద్ధాంతం ఇతివృత్తంగా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న సినిమా ఇది. సుమంత్ హీరో. రాజేశ్ కర్ణ దర్శకత్వం వహిస్తున్నారు.

# కిల్లర్ సినిమా ఆకట్టుకుంటుంది



హీరోయిన్ జ్యోతి పూర్వాజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కిల్లర్ టీజర్ హైదరాబాద్‌లో విడుదల అయ్యింది. డైరెక్టర్ సుకు పూర్వాజ్ ఈ సినిమాను మల్టీ లేయర్ స్క్రీన్‌ప్లే, సైఫై థ్రిల్లర్‌గా రూపొందించారని తెలిపారు. జ్యోతి పూర్వాజ్ ఆరేడు క్యారెక్టర్స్‌లో నటించి యాక్షన్ సీక్వెన్సులు పూర్తి చేశారు. టీమ్ సభ్యులు తమ అనుభవాలను పంచుకుని, సినిమా టెక్నికల్ క్వాలిటీపై నమ్మకం వ్యక్తం చేశారు. ట్రైలర్ త్వరలో రిలీజ్ అవుతుందని మేమర్స్ తెలిపారు.

# "ఇలా ఎవరు తినిపిస్తారు.?"




విడుదలకు ముందే ది కేరళ స్టోరీ 2 వివాదాలకు కేంద్రంగా మారింది. ముఖ్యంగా కేరళలో అధికార కమ్యూనిస్ట్ పార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్, అలాగే సీఎం పినరయి విజయన్ ఈ సినిమాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, కేరళను ఉగ్రవాద కేంద్రంగా చూపిస్తున్నారని విమర్శించారు. బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా సినిమా ట్రైలర్‌లో ముస్లింహిందూ కుటుంబ సీన్ చూపిన విధానాన్ని అసత్యంగా, సమాజాన్ని విడదీసే ప్రాపగండాగా అభివర్ణించారు. ఆయన చెప్పినట్లు, నిజ జీవితంలో ఎవరూ అలా బలవంతంగా బీఫ్ (గొడ్డు మాంసం) తినిపించరని, కనీసం కిచిడీ కూడా బలవంతం చేయరని చెప్పారు. సినిమా కేవలం డబ్బు సంపాదన కోసం తీసినట్లు, వాస్తవాలకు దూరంగా ఉందని విమర్శించారు. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, విపుల్ అమృత్‌లాల్ షా నిర్మాణంలో, ఫిబ్రవరి 27న థియేటర్లలో విడుదల కాబోతోంది.

# 7 ఫిలింఫేర్లతో.. సాయి పల్లవి అరుదైన రికార్డ్..



దక్షిణాది సినీ ఇండస్ట్రీలో గ్లామర్ కంటే నటనకే పెద్దపీట వేసే అతికొద్ది మంది హీరోయిన్లలో సాయి పల్లవి ఒకరు. మేకప్ లేకుండా వెండితెరపై మెరిసే ఈ సహజ నటి, తాజాగా తన ఖాతాలో మరో అరుదైన మైలురాయిని చేర్చుకుంది. తాజాగా జరిగిన ఫిలింఫేర్ అవార్డుల వేడుకలో 'అమరన్' సినిమాకు గాను ఉత్తమ నటిగా అవార్డు అందుకోవడంతో, ఆమె కెరీర్‌లో మొత్తం 7 ఫిలింఫేర్ అవార్డులు చేరాయి.

మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో మొదలైన ఆమె ప్రస్థానం, నేడు భారతీయ సినిమాలోనే అత్యుత్తమ నటిగా కీర్తించబడే స్థాయికి చేరింది. ఇప్పటివరకు ఆమె అందుకున్న ఫిలింఫేర్ అవార్డుల జాబితా చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే..

1. ప్రేమమ్: బెస్ట్ యాక్ట్రెస్ డెబ్యూ (మలయాళం) 2. ఫిదా: ఉత్తమ నటి (తెలుగు), 3. శ్యామ్ సింగరాయ్: ఉత్తమ నటి (తెలుగు) , 4. లవ్ స్టోరీ: ఉత్తమ నటి (తెలుగు), 5. గార్గి: ఉత్తమ నటి (తమిళం) , 6. విరాటపర్వం: ఉత్తమ నటి క్రిటిక్స్ (తెలుగు) ,7. అమరన్: ఉత్తమ నటి (తమిళం లేటెస్ట్)

ఒకే నటి వేర్వేరు భాషల్లో, విభిన్నమైన పాత్రలతో ఇన్ని అవార్డులు అందుకోవడం ఒక రికార్డు అనే చెప్పాలి. ముఖ్యంగా గతేడాది విడుదలైన 'అమరన్'లో ఇందు రెబెకా వర్గీస్ పాత్రలో ఆమె పండించిన భావోద్వేగాలకు ఫిలింఫేర్ జ్యూరీ ఫిదా అయిపోయింది. ప్రస్తుతం ఆమె చేతిలో హిందీలో 'రామాయణ' వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ వేగంతో వెళ్తే భవిష్యత్తులో ఆమె మరిన్ని రికార్డులు తిరగరాయడం ఖాయం.

# అసౌకర్యంగా అనిపించేది



నటి తాప్సీ దక్షిణాది చిత్ర పరిశ్రమపై మరోసారి కామెంట్స్ చేశారు. తన కొత్త సినిమా 'అస్సీ' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సౌత్ ఇండస్ట్రీలో తాను ఇబ్బంది పడినట్లు తెలిపారు. గ్లామర్ సన్నివేశాలు, పాటలకు సంబంధించి.. మరింత ఆకర్షణీయంగా కనిపించాలనే ఉద్దేశంతో ప్యాడెడ్ బ్రా ధరించాలని సౌత్ ఫిల్మ్‌మేకర్స్ తనపై ఒత్తిడి తెచ్చేవారని ఆరోపించారు. సినిమా సెట్స్‌లో వందలాది మంది ముందు ఇలాంటివి చెప్పడం అసౌకర్యంగా అనిపించేదన్నారు. దక్షిణాది, భోజ్‌పురి సినీ పరిశ్రమల్లో హీరోయిన్ల నాభిపై ఎక్కువగా దృష్టి పెడతారని వ్యాఖ్యానించారు. తాప్సీ కామెంట్లపై నెట్టింట చర్చ జరుగుతోంది.